

# పరిచయం

**ఉమామహేశ్వర శర్మ**

దేవాలయం స్పీకర్ "కౌసల్య సుప్రజా రామ పూర్వా సంధ్యా ప్రవర్తతే..." అని పాడటం మొదలెట్టింది.

రామాపురం ప్రెసిడెంటు హనుమంతరావుగారు నిద్ర నుండి మేలుకొని, అలవాటుగా తలను అటూ ఇటూ తిప్పి చూసి, పక్కనే కింద పడుకొని వున్న పనివాడు లేకపోవడంతో తెల్లవారిందని నిశ్చయించుకుని, వొళ్లు విరుచుకుంటూ "నారిగా!" అంటూ, దిండుకింద ఉన్న చుట్ట తీసుకుంటూ లేచి కూర్చున్నారు.

నీళ్ల పొయ్యి కింద నిప్పు తీసుకొని "అయ్యగారు" అంటూ పరుగు లాంటి నడకతో వచ్చాడు నారాయణ. "రాత్రి మీరు నిద్దురోయాక కరణం గారి పాలేరు వచ్చారండి. అమ్మాయిగారు శుక్రవారం బయలుదేరతానని చెప్పమన్నారట" అన్నాడు.

"ఎలాగు మనం వెళతాం గదరా. అట్టాగే అటు పోయి వద్దాం" అన్నారు హనుమంతరావుగారు.

** ** **

"అక్కా, కరణం గారి పాలేరు మధ్యాహ్నం మా కాలేజీకి వచ్చాడు. నేను శుక్రవారం బయలుదేరివస్తానని చెప్పమని చెప్పాను" అంటూ వస్తూనే చెప్పింది సుజాత. "బావను ఒప్పించే బాధ్యత కూడా నీదే" అంటూ చెప్పులు విప్పేసి, కాళ్లు కడుక్కోవడానికి బాత్ రూంకి వెళ్లింది.

బయట స్కూటర్ ఆపి ఇంట్లోకి వచ్చిన రాంమోహన్, "జానకీ, త్వరగా బయలుదేరు. ఆరు గంటల కల్లా పిక్చర్ స్టార్ట్ అవుతుంది" అన్నాడు.

"సారీ బావా! నేను రావట్లేదు. నాకు రేపు సెమినార్ వుంది" అన్నది సుజాత.

"వచ్చిన తర్వాత చదువుకోవచ్చుగా" అన్నాడు రాంమోహన్.

"నిద్ర మొహంతో ఏమి చదువుతుంది?" అన్నది జానకి, టిఫిన్ ప్లేటు అందిస్తూ.

"సరే, నీ ఇష్టం" అన్నాడు రాంమోహన్.

"సుజాతా, గేటు వేసుకో" అంది జానకి.

"వస్తున్నా అక్కా" అంటూ గేటు వేయడానికి వెళ్లింది. గేటు వేసి స్కూటర్ వెళ్లిన వైపు చూస్తూ నిలుచుంది సుజాత.

"హల్లో సుజాతగారూ! ఇదేనా మీ ఇల్లు? పక్కనే మా పిన్నీవాళ్ల ఇల్లు" అంటూ కాలేజీ హీరో సునీల్ పలకరించాడు.

"రండి" అంటూ ఇంట్లోకి నడిచింది.

"రేపు సెమినార్ ఉంది కదా! అందుకని నేను ఉండిపోయాను. మా అక్కా, బావా పిక్చర్‌కి వెళ్లారు" అంది సుజాత.

"మీ జువాలజీ మేడమ్ ఇల్లు ఇక్కడకు దగ్గరే. నాకు మన కాలేజీలో సీటు ఇప్పించింది. చాలా హెల్పింగ్ నేచర్ వుంది మేడమ్‌కు" అన్నాడు సునీల్.

"మీకు వీలైతే ఒకసారి వస్తారా? మేడమ్ దగ్గరకు వెళ్దాం" అంది సుజాత.

"ఓ.కే. అలాగే. సరే, నేను వస్తాను. చిన్న పనుంది" అని బయలుదేరాడు సునీల్.

కాలేజీ గేట్‌లో అడుగు పెట్టగానే సెకండ్ బెల్ మోగడంతో, సుజాత గబగబా నడుచుకుంటూ క్లాస్ రూంలోకి వెళ్లింది.

ముందే బాగా ప్రిపేర్ కావడంతో సుజాత సెమినార్‌లో ఎక్స్‌ప్లనేషన్ బాగా ఇచ్చింది బెల్ మోగింది. డిపార్ట్‌మెంట్‌లో లెక్చరర్సంతా శాటిస్ఫై అయ్యారు. అందరూ "వెరీ గుడ్" అన్నారు.

లంచ్ అవర్‌లో సుజాత క్యాంటీన్‌లో సునీల్ కోసం వెయిట్ చేస్తూ కూర్చుంది.

కొద్దిసేపటికి సునీల్ వచ్చాడు.

"హాయ్ సునీల్!" అంది సుజాత.

"హాయ్ సుజాతా, వాట్ ఎ సర్‌ప్రైజ్! మీరు ఇలా క్యాంటీన్లో..." అన్నాడు సునీల్.

"మీ కోసమే వెయిట్ చేస్తున్నాను. చిన్న రిక్వెస్ట్. ప్లీజ్ జువాలజీ మేడమ్ వాళ్ల ఇల్లు మీకు తెలుసన్నారు గదా. వీలైతే ఈ రోజు సాయంత్రం తీసుకెళ్తారా?" అని అడిగింది.

ఒక నిమిషం ఆలోచించి "సరే" అన్నాడు సునీల్.

"థ్యాంక్యూ. క్లాస్ ఉంది" అని వెళ్లింది సుజాత.

కాలేజీ అయిన తర్వాత గేటు బయట ఎదురుచూస్తున్నాడు సునీల్.

సుజాత గబగబా వచ్చింది.

"ఎంత సేపయింది వచ్చి?" అని అడిగింది.

"జస్ట్ టూ మినిట్స్."

"ఒకే వెళ్దామా" అన్నాడు.

ఇద్దరూ మాట్లాడుకుంటూ నడుస్తున్నారు.

"సెమినార్ ఎలా చేశారు?"

"బాగానే అయింది. మేడమ్ దగ్గర కొన్ని డౌట్స్ క్లియర్ చేసుకోవాలి. అందుకే మీకు శ్రమ కల్గిస్తున్నాను" అంది.

"నో. నాటెటాల్" అన్నాడు.

ఇంతలో "సునీల్ సునీల్" అంటూ ఎవరో పిలిచారు.

"హాయ్ కుమార్, ఇప్పుడే వస్తాను. ఇక్కడే వుండు" అన్నాడు సునీల్. "కొంచెం ముందుకు వెళ్లిన తర్వాత "ఆ గ్రీన్ గేట్ ఇల్లే" అన్నాడు. "నన్ను చూస్తే క్లాస్ తీసుకుంటుంది మీరు వెళ్తారా?" అన్నాడు.

"థాంక్స్ అండీ. మీరు ఏదో పని మీద కుమార్‌ని ఆపారు కదా. నేను వెళ్తాను లేండి రేపు కలుద్దాం" అన్నది.

"నమస్తే మేడమ్" అంది సుజాత.

"మార్నింగ్ సెమినార్‌లో వెల్ ఎక్స్‌ప్లెయిన్, ఫస్ట్ ర్యాంక్ నీదే!" అంది మేడమ్.

"అవుట్ ఆఫ్ సబ్జెక్ట్‌లో నుంచి ఎక్స్‌ప్లెయిన్ చేశాను కదా మేడమ్. అందుకే వచ్చాను" అంది సుజాత.

"నో నో. నాట్ ఎట్ ఆల్ నువ్వు అలా చెప్పడం వల్లనే మాకు మార్క్స్ ఆడ్ చేయడానికి అవకాశం వచ్చింది. లేకపోతే ర్యాంక్ నరేంద్రకు ఇవ్వాల్సి వచ్చేది" అంది మేడమ్.

"వస్తాను మేడమ్" అని చెప్పింది సుజాత.

"యు ఆర్ వెల్‌కమ్" అంది మేడమ్.

సుజాత బయలు దేరింది. బస్ స్టాప్‌లో బస్ కోసం ఎదురు చూస్తూ విసుగ్గా నిలుచుంది.

స్కూటర్ పై వచ్చిన సునీల్ వెనక నుంచి "కలిశారా మేడమ్ని?" అని అడిగాడు.

"రండి నేనూ మీ ఇంటి వైపే వెళుతున్నాను. మా పిన్నిగారి ఇంటికే" అన్నాడు.

ఒక్క క్షణం తటపటాయించి స్కూటర్ ఎక్కింది సుజాత.

జానకి గేటు దగ్గర నిలబడి ఎదురు చూస్తోంది. ఇంతలో స్కూటర్‌పై రాంమోహన్ రావు వచ్చాడు. గేటు దగ్గరే "సుజాత రాలే"దని భర్తతో చెప్పింది.

"వస్తుందిలే. ఏదో లేటు అయి వుంటుంది" అంటూ లోపలికి వెళ్లాడు.

ఇంతలో సునీల్ స్కూటర్‌పై సుజాత కూడా వచ్చింది. స్కూటర్ దిగి "థాంక్స్ సునీల్" అంది.

"రేపు కలుస్తారుగా" అన్నాడు సునిల్.

"మాకు సెకండ్ అవర్ లేదు" అంది.

"సో వేర్?" అన్నాడు.

"లైబ్రరీలో వుంటాను."

"ఓ.కే" అంటూ సునీల్ స్కూటర్ ఆపి, వాళ్ల పిన్ని ఇల్లింట్లోకి వెళ్లాడు.

ఇదంతా చూస్తున్న జానకితో, సుజాత "మా కాలేజి మేట్. మా ఫ్రెండ్" అంది.

"ఉహూఁ" అంది జానకి.

"అన్నట్లు ఇక్కడ వాళ్ల పిన్ని వాళ్లు వుంటారుట" అంది సుజాత.

"ఎవరు! జగదాంబగారా?"

"పేరు నాకు తెలియదు."

"సర్లే పద" అంది సుజాత.

మరునాడు జానకి, జగదాంబగారితో "మీ అక్కగారి అబ్బాయా, మా చెల్లెలి కాలేజీలో చదువుతున్నది?" అని అంది.

"అవునండీ, వాడు మా అక్క కొడుకు. నిన్న సాయంత్రం మా అక్క కబురు చేసింది ఒక సారి రమ్మని. అది చెప్పటానికి వచ్చాడు. మీకు ఎలా తెలుసు?"

'నిన్న మా చెల్లెలికి లిఫ్ట్ ఇచ్చినప్పుడు చూశాను లేండి" అంది.

"మా బావగారు జిల్లా కోర్టు జడ్జి. ఈ ఊళ్లోనే వుంటారు. వస్తానమ్మా! వంటఁ ఎని వుంది. మా ఆయన వచ్చే టైం అయింది" అంటూ జగదాంబగారు వెళ్లింది.

మధ్యాహ్నం రామ్మోహన్‌రావు భోజనానికి వచ్చినప్పుడు, జానకి అంది "నిన్న సుజాతతో వచ్చింది పక్కన ఉన్న జగదాంబగారి అక్క కొడుకట."

"ఏం చేస్తున్నాట్ట?" అన్నాడు.

"వాళ్ల నాన్న జడ్జిట. డిగ్రీ అయింతర్వాత లా చేయిస్తారట" అంది జానకి.

రాంమోహన్‌రావు వెళ్లిన తర్వాత జానకి గేటు వేద్దామని వెళ్లింది.

జగదాంబ, "నేను మా అక్కయ్య గారింటికి వెళ్లివస్తాను. మా వారు వస్తే తాళం ఇస్తారా?" అంది జానకితో.

"సరే" అంది జానకి.

సాయంత్రం సుజాతతో పాటు సునీల్ కూడా వచ్చాడు.

"మా పిన్ని లేదండి. తాళం వేసి వుంది. మీకు ఏమన్నా తెలుసా?" అని అడిగాడు జానకిని.

"మీ ఇంటికే వెళ్లింది. మీ బాబాయి వస్తే 'కీ' ఇమ్మంది. కీ కావాలా?"

"థాంక్స్ వద్దు లెండి" అన్నాడు.

"సుజాతా, నేను వెళ్తున్నా."

"ఒక్క నిమిషం" అంది కిచెన్లోంచి.

"కూర్చోండి" అంది జానకి.

సుజాత రెండు ప్లేట్స్‌లో టిఫిన్ తెచ్చి ఒకటి సునీల్‌కి ఇచ్చింది. రెండోది జానకికి ఇవ్వబోయింది.

"నాది అయింది. నువ్వు తీసుకో" అంది జానకి.

సునీల్ టిఫిన్ తింటూ "రేపు సండే.బయటికి పోదాం వస్తారా?" అన్నాడు సుజాతతో.

జానకి "అవుట్ ఆఫ్ స్టేషన్‌కా?" అంది.

"లేదు! లేదు పిక్‌నిక్‌లాగా" అన్నాడు.

"సరే" అంది.

"థాంక్స్ అండీ. నేను వెళ్లివస్తాను. రేపు ప్రోగ్రామ్ ప్లాన్ చేసుకోవాలి" అంటూ బయటికి నడిచాడు సునీల్.

సునీల్ వెంట బయటికి వచ్చింది సుజాత. సుజాత గేటు వేస్తుండగా రాంమోహన్‌రావు వచ్చాడు.

"మీ అక్క లేదా?"

"ఉంది. కిచెన్‌లో వుంది."

రాంమోహన్‌రావు ఇంట్లోకి వచ్చి "జానకీ, నేను క్యాంప్‌కి వెళ్లాల్సి రావచ్చు. మీరు ఒక్కళ్లే ఉండగలరా?" అన్నాడు.

"ఎన్నాళ్లు?" అంది జానకి.

"అబ్బే, ఒక వారం రోజులే."

"సరేలే" అంది జానకి చేసేదేమీ లేనట్లు.

ఇవాళ ఆదివారం అన్నట్లు ఆకాశం మబ్బులతో కమ్ముకుంది. అప్పుడే నిద్దుర లేవాలా. సూర్యుడు వచ్చిపోతున్నాడు. మా డ్యూటీ మేం చేయాల్సిందే అన్నట్లు పక్షులు గుంపులు గుంపులుగా ఎగురుతున్నాయ్.

నరేంద్ర, కుమార్, సునీల్, రాణి, సుకన్య లతో లేత నీలం రంగు కారు, హారన్ కొడుతూ సుజాత కోసం ఆగింది.

అందరూ కారు దిగి సుజాత ఇంట్లోకి వెళ్లారు.

"సుజీ! తొందరగా కానీ వెళ్దాం" అంది రాణి.

"కానీ రే! కాసేపు అయితే ఎండవస్తుంది" అంది సుకన్య.

ఇంతలో సుజాత వచ్చి "నేను రెడీ!" అంది.

"హల్లో" అన్నారు అందరూ.

జానకి టిఫిన్ పెట్టింది అందరికీ.

"థాంక్స్ అండి. మీకు శ్రమ కల్గించాం" అన్నాడు కుమార్.

"ఏమీ లేదులే" అంది జానకి.

"ఎవరి కప్పు ఖాళీ కాగానే, వాళ్లు వెళ్లి కార్లో కూర్చోవాలి" అన్నాడు నరేంద్ర.

"ఒకే యార్" అంది రాణి.

కోరస్ పాడారు అందరూ.

అందరూ వచ్చిన తర్వాత కారు స్టార్ట్ చేశాడు నరేంద్ర.


"హిప్ హిప్ హుర్రే!" అంటూ అంతా చేతులు కలుపుకున్నారు.

"లిమిట్స్ దాటవద్దు. ఇట్స్ ఓన్లీ రిలీఫ్ టూర్" అన్నాడు సునీల్.

"ఓకే" అంది సుజాత.


అందరూ ఏకీభవించారు.

సునిల్ గిటార్ తీశాడు.



# 'నారి' సారించిన శిలాలోలిత

వ్యాసం వ్యాప్తికి దోహదం చేసినవి మన తెలుగు పత్రికలే. 1865 నుండి.. తెలుగు వ్యాసం 'తత్వబోధిని' అనే పత్రిక ద్వారా వ్యాసం ప్రాచుర్యంలోకి వచ్చిందని తెలుస్తోంది. ఆ తర్వాత అన్నిపత్రికలు వ్యాసాలకు ప్రాధాన్యం ఇచ్చాయి. నేటికీ ఇస్తున్నాయి కూడా. మతం, భాష, వైద్యం, విజ్ఞాన శాస్త్రం, వ్యవసాయం, విద్యా రంగం, సంస్కృతి, సంఘసంస్కరణ. దేశచరిత్ర, ధర్మశాస్త్రవిషయాలు. ఏవైనా వ్యాసవస్తువులే... నేటి తెలుగు సాహిత్యపు తీరుతెన్నులపై శీలాలోలితగారు చేసిన పరిశోధన, రచించిన వ్యాసాలు ఎందరో పాఠకులకు కాకుండా, విద్యార్థులకు కూడా ఎంతో ఉపయోగకరంగా పొందుపరచారు.




తెలుగు ప్రప్రథమకవయిత్రి 'తాళ్లపాక తిమ్మక్క' నుండి నేటివరకూ. అంటే 15వ శతాబ్దం నుండి 21వ శతాబ్దం వరకు తెలుగు కవయిత్రులు. వారి రచనారీతుల గూర్చి ఎంతో లోతుగా పరిశీలించినట్లున్న ఈ సంపుటిలో పాఠకులే కాకుండా... రచయితలు కూడా తెలుసుకోదగ్గ విషయాలున్నాయి. 1990 నుండి ఉత్తమకథాసంకలాలు ప్రతి ఏటా వస్తున్నా, స్త్రీలకు సరైన స్థానాన్ని ఇవ్వటం లేదని ఒక చోట వీరి ఆవేదనను తెలిపారు.

ఇందు దాదాపు 'భూమిక' కాలమ్‌లో రచించినవే కనబడినా... ఎన్నో తెలియని విషయాలను సేకరించి తెలిసిన శీలాలోలిత గారి తీరు ప్రశంసనీయం. ఇందు ప్రముఖకవయిత్రులను గూర్చిన విశ్లేషాత్మకమయిన వ్యాసాలున్నాయి. తెలుగు సాహిత్యంలో నన్నయ భారతంలోని స్త్రీ పాత్ర చిత్రణ నుండి... స్త్రీవాద, దళితవాదం, మైనారిటీ లాంటి అన్ని వాదాలలో స్త్రీపాత్రచిత్రణ ఎలా సాగిందో వివరణాత్మకంగా తెలిపారు. చక్కని అభివ్యక్తీకరణ, శైలి లోతైన పరిశోధన ఎంత కష్టమైన విషయాన్ని అయినా అందరికీ అర్థమయ్యే రీతిలో తెలపటం అనేది శీలాలోలిత గారి ప్రత్యేకత అని చెప్పవచ్చు.

ముఖ్యంగా స్త్రీల రచనలపై ఒక ఆరోగ్యకరమైన, ప్రోత్సాహకరమైన ప్రచారం ఉండటం లేదనేది నిజం అంటారు. స్త్రీ అన్నిరంగాలలో ఎంతో సాధించగలదని నిరూపించబడ్డాక కూడా మేథోవిషయంలో స్త్రీ ఎక్కడ పురుషుల్ని తోసి రాణీనంటూ ముందుకు పోతుందోననే భయంతో కొన్ని అంశాలను వెలికితీసి దుష్ప్రచారాలు చేశారు. కాంతకు కవిత కలిసి రాదనే భావన ప్రాచీనుల నుండి ఉంది. ఆడవారు ఏదైనా రాస్తే 'అచలం కవిత్వం' 'ఆడవారి కవిత్వం' అని చిన్న చూపు చూసేవారిని కాలక్రమేణా తాళ్లపాక తిమ్మక్క, మొల్ల లాంటి కవయిత్రులు తమదైన శైలిలో చక్కటి కావ్యాల్ని అందించిందని తెలిపారు.

**నారి సారించి (సాహిత్య వ్యాసాలు), రచన: శిలాలోలిత, మాధ్యమం ప్రచురణ, వెల: రూ.75/–, పుటలు: 176. ప్రతులకు: శిలాలోలిత, 'సూఫీఘర్' 1–7–9/1/3, చైతన్యపురి, హైదరాబాద్ –500 060, ఫోన్: 040 –24040890.**

ఇలాంటి వాతావరణంలో 70ల తర్వాత 80 85 మధ్య స్త్రీలు తమ రచనల్ని తక్కువగా రచించినా. విద్యారంగంలో స్త్రీలు ఎక్కువ కావడం మూలంగా అనేకసాహితీరచనలు స్త్రీలు రచిస్తున్నారు. నేడు దళితవాదం లోంచి కూడా తమ వేదనను స్త్రీలు వినిపిస్తున్నారు. అలాగే మైనారిటీ వాదంలో కూడా స్త్రీల రచనలు నెమ్మది నెమ్మదిగా ప్రారంభమయ్యాయి... అంటూ తెలిపారు.

'కవిత్వం' అనేది ఒక అనుభూతి చెందితే ఉద్భవించేది. అందుకు వీరే అర్హులు అనడం .. ఈ కవిత్వం ఈ వాదానికే చెందుతుంది అనడం ఎంతో హాస్యాస్పదం.

మంచి రచన ఎప్పటికీ స్నేహంగా పక్కనే వుంటుంది. ప్రజల నాలుకపై చిరస్థాయిగా నిలబడే వుంటుంది. మరిన్ని విషయాలతో నేటి రచయితలు, వర్ధమానకవులపై కూడా శీలాలోలిత స్పందించి వాటి కొక పుస్తకరూపాన్ని ఇస్తే.. కవులు తమ సాహిత్యాన్ని అద్దంలో ఒకసారి చూసుకుంటారేమో అని ఆశిస్తున్నాను. ఈ సమగ్రవ్యాసాలకు వారు చేసిన కృషికి అభినందిస్తున్నాను.

ప్రతులకు: శీలాలోలిత, సూఫీఘర్, చైతన్యపురి, హైదరాబాద్-60, ఇంకా హైదరాబాద్‌లలో అన్ని పుస్తకకేంద్రాలు.

**శైలజామిత్ర**

---

కుమార్ ఫాక్స్ తీశాడు. రాణి, నరేంద్ర డ్రమ్స్ తీసుకొని నరేంద్ర పక్కనే కూర్చుంది. ఇంతలో బొటానికల్ గార్డెన్ వచ్చింది.

డిక్కీ లోంచి కార్పెట్ తీసి పరిచాడు నరేంద్ర.

సుజాతకి ఏదో లోకంలో వున్నట్లు ఉంది.

రాణి, సుకన్య, నరేంద్ర, కుమార్ డాన్స్ చేయడం మొదలుపెట్టారు.

సునీల్ కూడా జాయిన్ అయ్యాడు.

కాసేపు అయిన తర్వాత సుజాత కూడా సునీల్ చెయ్యి పట్టుకుని డాన్స్ చేయడం మొదలుపెట్టింది.

మూడు గంటల దాకా డాన్స్ చేశారు.

తర్వాత సుజాత సునీల్‌తో, రాణి నరేంద్రతో, సుకన్య కుమార్‌తో ఫోటోలు తీసుకుని, చివరగా అందరూ కలిసి ఫోటో తీసుకొని లంచ్ చేసి, తిరుగు ప్రయాణం చేసి ఇళ్లకు చేరారు.

సుజాత వాళ్ల గేటు బయట నారాయణ కూర్చొని వున్నాడు.

సుజాతను చూసి, "అమ్మాయిగారూ, బాగున్నారా?" అన్నాడు.

"ఎప్పుడొచ్చారు?" అడిగింది సుజాత.

"నాన్నగారికి పని వుండి వచ్చాం" అన్నాడు నారాయణ.

"ఎక్కడికెళ్లావ్ అమ్మాయ్, సెలవు రోజు ఇంట్లో అక్కకి సహాయం చేయకుండా?" అన్నాడు హనుమంతరావుగారు.

"మా క్లాస్ పిల్లలతో సరదాగా..." అంటుండగానే...

"అక్క చెప్పిందిలే" అన్నాడు.

మర్నాటి మధ్యాహ్నం జానకి, హనుమంతరావుగారితో కలిసి జగదాంబ గారింటికి వెళ్లింది.

"మా నాన్నగారు" అని పరిచయం చేసింది.

హనుమంతరావు, తన మాటల చాకచక్యంతో జగదాంబని "మా అక్కయ్యగారితో చెప్పి మా బావగారిని అడగమంటాను" అని అనిపించాడు.

రెండు రోజుల తర్వాత జానకిని పిల్చి జగదాంబగారు ఏదో చెప్పారు.

జానకి, హనుమంతరావుగారు, జగదాంబగారితో కలిసి జస్టిస్ పరమేశ్వరం గారింటికి వెళ్లారు.

హనుమంతరావు, పరమేశ్వరంగారు మాట్లాడుకున్న తర్వాత "మంచి రోజు చూసి కబురు పెడతాం నిశ్చితార్థానికి" అన్నారు, పరమేశ్వరంగారు.

"పరమేశ్వరం గారి మాట పరమశివుడి మాటే" అన్నారు హన్మంతరావుగారు.

రాంమోహన్‌రావు గారితో సునీల్, సుజాతలు గుళ్లోకి వెళ్లారు.